నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అన్నమయ్య
గురువారం 5 జూన్ 2025
పేజీలు 8



# అమరావతి జర్నలిస్ట్ క్రికెట్ టోర్నీ రాష్ట్ర విజేత కడప



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్:** గుంటూరు కేంద్రంగా జూన్ 2 వతేది నుంచి 4వ తేది వరకు జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగిన అమరావతి జర్నలిస్ట్ రాష్ట్ర క్రికెట్ టోర్నీ విజేతగా కడప జిల్లా విజయం సాధించింది. లీగ్ మ్యాచ్ లో నెల్లూరు పైన 29 పరుగుల తేడాతో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్ లో విజయనగరం మీద 118 పరుగులు తో ,సెమీఫైనల్‌లో శ్రీకాకుళం పై 38 పరుగుల తేడాతో గెలుపొంది ఫైనల్ కు దూసుకెళ్లింది. ఫైనల్ మ్యాచ్ లో టాస్ ఓడి బ్యాటింగ్ కి దిగిన కడప జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 169/4 పరుగులు సాధించగా చిత్తూరు జట్టు 16 ఓవర్లు ముగిసే సరికి 135/6 పరుగులు సాధించడంతో కడప జట్టు చిత్తూరు జట్టుపై 34 రెండు తేడాలతో విజయం సాధించి రాష్ట్రస్థాయి టోర్నీని సాధించింది. కడప జట్టు అది నుంచి సమిష్టిగా రాణిస్తూ ప్రత్యర్థి జట్టుపై

మిగతా 2లో



## ఏడాది కూటమి పాలనతో రాష్ట్ర ప్రజలకు ఒరిగింది శూన్యం




మిగతా 2లో

- అప్పులు చేయడంలో వైసీపీనిమించిపోయిన కూటమి
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆరోపణలు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అధికార తెలుగుదేశం,ప్రతిపక్ష వైసీపీలుఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాహుకేతు వులుగా మారాయని,ప్రజలకు అరచేతిలో వైకుంఠం,కైలాసాన్ని అధికారప్రతిపక్షపార్టీలు చూపిస్తున్నా యని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అరోపించారు.బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు నిగార్ సుల్తానా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అప్పులు చేయడంలో వైసీపీని కూటమి మించి పోయింద న్నారు .దీంతో వైకాపా,టిడిపి కూటమి దొందూ దొందేనన్నారు.రాష్ట్ర పరిస్థితి పెనం మీదనుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైంద న్నారు.వైకాపా రాష్ట్రాన్ని అప్పుల, అరాచక, ఆటవిక, మద్య, జూద, డ్రగ్,గంజాయి ఏపీగా చేసింద న్నారు.కూటమి పాలన అంతకంటే అధ్వాన్నంగా తయారైందని దుయ్యబట్టారు.మండలానికి నాల్గు మద్యం షాపులు, నలభై బెల్టు షాపులు అన్నట్లు మద్యం పాలసీ తయారయిందన్నారు. పాఠశాలల్లో కూడా డ్రగ్స్,గంజాయి ప్రవేశించాయని, వైకాపా కంటే ఎక్కువగా అప్పులు చేస్తోందని,ప్రజలపై 15,485 కోట్ల రూపాయలుఅదనపు భారం విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో మోపిందని నిప్పులు చెరిగారు. నిరుద్యోగ భృతి,తల్లికి వందనం,



# జూన్ వస్తుందంటేనే తల్లిదండ్రుల్లో హడల్

జూన్ నెల వచ్చిందంటే సామాన్యులకు దడ మొదలైనట్లే! స్కూళ్ల ప్రారంభం నేపథ్యంలో ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం, బ్యాగులు ఇతర సామగ్రి కొనుగోళ్లతో తల్లిదండ్రులకు చుక్కలు కనపడతాయి. అయితే నియంత్రణ అనేది లేకపోవడంతో ఈసారి స్పెషల్ ఎఫెక్ట్ అన్నట్లు ఫీజుల భారం రెట్టింపైంది. ఇటు ఇంటి అద్దెలు పెరిగాయి. ఆపై నిత్యావసర ధరల పెరుగుదల, ఆకాశాన్నంటుతున్న కూరగాయల ధరలతో దిక్కుతోచని పరిస్థితి ఎదురైంది. ఒక్కో కుటుంబానికి ఈ నెలలో సుమారు లక్షలకు పైనే ఖర్చు వచ్చిపడటంతో, చాలీచాలని వేతనాలతో, పైసా పైసా కూడబెట్టుకునే సామాన్యులు ఈ నెల గడిచేదెలా అంటూ ఆందోళన చెందుతున్నారు.







- “ మధ్యతరగతి తల్లిదండ్రులకు స్కూళ్ల భయం
- డోనేషన్లు, టర్మ్ ఫీజులు, బ్యాగులు, పుస్తకాల భారం
- ప్రైవేటు బడుల్లో ఫీజుల మోత
- విద్యార్థుల తల్లిదండ్రులపై రూ.లక్షల్లో భారం

మిగతా 2లో

**వీరబల్లి మేజర్‌న్యూస్ :** పేద, మధ్య తరగతి కుటుంబాల్లో ఖర్చుల గుబులు నెలకొంది. 11 నెలల పాటు ఏదో ఒక విధంగా నెట్టు కొచ్చిన పేద, మధ్యతరగతి కుటుంబాలు జూన్ వచ్చిం దంటేనే భయపడిపోతున్నారు. అమ్మో.. జూన్ అంటూ నోరెళ్లబెడుతున్నారు. నెలరోజుల పాటు వేసవి సెలవుల్లో ఆటపాటలతో ఆనందంగా గడిపిన విద్యార్థులు పుస్తకాలపై కుస్తీ పట్టేందుకు సిద్ధమవుతుండగా, తుండగా, వారి తల్లిదం డ్రులు మాత్రం ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందు కు ఆలోచన చేస్తున్నారు. ఏటికేడు పెరుగు తున్న స్కూ లు, కాలేజీల ఫీజులు, అందుకయ్యే ఖర్చు తలచుకుం టేనే వారి గుండె గుభేల్ మంటోంది. నెలవారీ జీతాలపై నే ఆధారపడి జీవితాలను నెట్టుకొచ్చే మధ్యతరగతి కు టుంబాలు సతమతమవుతున్నాయి. ఇంటిబడ్జెట్తోపాటు,పిల్లలస్కూల్ ఫీజుల బడ్జెట్ పై కసరత్తు మొదలు పెడతారు. ప్రతీ కుటుంబంపై జూన్లో రూ.50 వేల నుం చిరూ. లక్షవరకు స్కూల్ ఖర్చులు ఉంటాయి. నూతన విద్యా సంవత్సరానికి



# జూన్ వస్తుందంటేనే తల్లిదండ్రుల్లో హడల్

కొద్ది రోజులు మాత్రమే ఉడడంతో.. ఇప్పటి నుంచే తల్లిదండ్రుల్లో ఆందోళన మొద లైంది. పాఠశాలలు తెరచుకోవడానికి ముందే విద్యార్థు లకు కావాల్సిన పుస్తకాలు, యూనిఫాం, షూ కొనుగోలు చేయడంతోపాటు ఫీజుల మోతను ఎదుర్కోవడానికి తల్లిదండ్రులు సిద్ధమవు తున్నారు.ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల మోత మధ్యతరగతి కుటుంబాలబడ్జెట్టును తల కిందులు చేస్తోంది. కళాశాలలు, పాఠశాలల్లో ఫీజులు కూడా భారీగా పెంచారు. ప్రభుత్వం ఈసారి సకాలం లో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం అందించడాని కి చర్యలు చేపట్టింది. ప్రైవేటు పాఠశాలల్లో చదివే వి ద్యార్థుల కోసం ప్రైవేటు దుకాణాల్లో పుస్తకాలు అమ్మకా లు మొదలు పెట్టారు. ఈ సారి పుస్తకాల ధరలు స్వల్పం గానే పెరిగినా, సామాన్యుడు కొనలేని పరిస్థితి ఉంది. ప్ర భుత్వం ముద్రించిన పుస్తకాల ధరలు ఈ సారి తగ్గించే అ వకాశాలు ఉన్నాయని చెప్పుకుంటున్నారు. కానీ వీటికి సంబంధించిన కొశ్చన్ బ్యాంక్లు, ఇతర సామగ్రి కొను గోలుకు మధ్యతరగతి కుటుంబాలు డబ్బులు సమకూ ర్చుకోవడానికి హడలిపోతున్నారు. ఇంటర్మీడియెట్ పూర్తి పిల్లలు ఉంటే బంగా రం వంటి వస్తువులు తాకట్టు పెట్టుకోవడానికి సిద్ధమవు తున్నారు. మరోవైపు అడ్మిషన్లు, పుస్తకాలు అయిపోతా యంటూ ప్రైవేటు పాఠశాలలు చేస్తున్న ప్రచారం కూడా అంతా ఇంతా కాదు. వేసవి పోయి వాతావరణం చల్లబ **డిందనే సంతోషం కంటే..** జూన్ నుంచిఎలాగటెక్కాలో తెలియని పరిస్థితి పేద కుటుంబాల్లో కనిపిస్తోంది. ముఖ్యంగా జిల్లాలోని వ్యవసాయ కుటుంబాలు తమ పిల్లలకు ఉన్నత విద్యను అందించాలని ఆరాట పడుతు న్నాయి. ఇందుకు ప్రైవేటు విద్యవైపు మొగ్గు చూపుతుం డడంతో మోయలేని భారంగా మారుతోంది. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులపై నియంత్రణ కరువై వివిధ రకాల పేరుతో ఫీజులు వసూళ్లు చేస్తున్నారు.

**పెన్సిల్ నుంచి పుస్తకాల వరకూ మోతే :** పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్నాయంటే తల్లిదండ్రులకు గుర్తుచ్చేది ఫీజలు, పుస్తకాలే. ముఖ్యంగా స్కూలులో అడుగు పెట్టాలంటే పుస్తకాలు, నోట్ బుక్సులతోపాటు, వాటిని భద్రపరుచుకునేందుకు భారీ బ్యాగులు, దానికి తోడు లంచ్ బాక్స్,పెన్ను, పెన్సిల్ ఇలా ఒకటేమిటి రకర కాలవస్తువులు కొనుగోలు తప్పనిసరి. గతంలో విద్యా ర్థులు కావాల్సిన పుస్తకాలు తమకిష్టమొ చ్చిన దుకాణంలో కొను క్కునేవారు. అయితే ఇపుడు ప్రైవేటు పాఠశాలల పంథా మారింది. పుస్తకాలు, బెల్టు, టై, యూనీఫాం అన్నీ ఆయా పాఠశాల్లోనే కొనాల్సిన ప రిస్థితి. దీంతో పాఠశాలల యాజమాన్యాలు చెప్పిన ధర చెల్లించలేక తల్లిదండ్రులు తల్లడిల్లుతున్నారు. ఒకవైపు ఆర్థికభారం.. మరోవైపు పిల్లాడి భవిష్యత్ కోసం మౌనం గానే ముందడుగు వేస్తున్నారు. అడ్మిషన్ నుంచి తరగ తి గదిలో అడుగు పెట్టేంత వరకు తల్లిదండ్రులకు కంటి మీద కునుకు కరువైపోతుందని వాపోతున్నారు.

**యూనిఫాం.. ఇతర ఖర్చుల భారం :** పాఠశాలలు తెరుచుకోవడంతోనే ఫీజులు చెల్లింపు. ఇతర ఖర్చులు ఇబ్బందులకు గురి చేస్తాయి. పిల్లలను బడికి పంపడానికి యూనిఫాం ఇతర సామగ్రి కొనుగో లు కష్టంగా మారు తుంది. పుస్తకాలు, డ్రెస్, షూ, సాధా రణ దుస్తుల ఖర్చు, బస్సు ఫీజులు ఇలా అనేక విషయా లపై తల్లిదండ్రులు లెక్కలు వేసుకుంటున్నారు. కొన్ని పాఠశాలల్లో బయట నోట్పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు కొ నుగోలుకు ఒప్పుకోరు. పాఠ్యపుస్తకాలు,బ్యాడ్జీలు,పాఠశాలల్లోనే కొనుగోలు చేయా లి.యాజమాన్యాలు నిర్ణ యించిన రేటుకు తీసుకేనేందుకు తల్లిదండ్రులు ఇబ్బం దులు పడుతున్నారు.

**అదనంగా రూ.50 వేల ఖర్చు :** ఎల్ కేజీ నుంచి పదో తరగతి, ఇంటర్మీడియెట్ వరకు టర్మ్ ఫీజులు, బస్సు రవాణా, ఇతరాలు కలిపితే రూ. 15 వేల నుంచి రూ.50 వేల వరకు ఖర్చు అవుతోంది. కా ర్పొరేట్ స్థాయికి వెళ్తే రూ. లక్ష వరకు ఖర్చు అవుతోంది. పిల్లల చదువుల కోసం మధ్య తరగతి కుటుంబాలు కా ర్పొరేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నాయి. ఇంజ నీరింగ్కు ఫీజు రీయింబర్స్మెంట్ మినహాయించినా క ళాశాలల ఫీజులు రూ.లక్షల్లోనే ఉన్నాయి. మరోవైపు హా స్టల్ ఫీజులు అదనపు భారం. ప్రైవేటు పాఠశాలల్లో స్కూ ల్ ఫీజులో వేలల్లో ఉన్నాయి. దీనికి తోడు ఈవెంట్స్ పేరుతో ఆదనపు వసూళ్లు చేస్తున్నారు. పుస్తకాలతో పా టు బ్యాగ్లు టిఫిన్ బాక్సుల రేట్లు మండి పోతున్నాయి.

**ఒక్కో కుటుంబంపై లక్షల్లో భారం :** ఒకవైపు నిత్యావసర సరుకులు, వివిధ ఖర్చులు అడ్డగోలుగా పెరిగిపోయాయి. దీంతో ఏ నెలకానెల ఆ దాయ, వ్యయాలపై ఆచితూచి అడుగులు వేస్తున్న వారి లో వేతన జీవులు, చిరు వ్యాపారులు, రోజువారీ కూలీ లు ఉన్నారు. అయితే విద్య విషయంలో పెరిగిన అవగా హన నేపథ్యంలో అందరూ పిల్లలను ఉన్నతంగా చది వించాలనే తలంపుతో ఉన్నారు. ఈ నేపథ్యంలో సాధా రణ రోజుల్లోనే నగరంలోని ఒక చిన్న కుటుంబం ఇంటి అవసరాలకు రూ.25 నుంచి రూ.30వేల వరకు ఖర్చవు తుండగా, ఈ నెలలో ఇంటి అవసరాలు పక్కనపెడితే పి ల్లల స్కూలు కోసం ఒక్కొక్కరికీ రూ.50వేల వరకు ఖర్చుచేయాల్సివస్తుంది. ఇంట్లో ఇద్దరు పిల్లలు ఉంటే ఇ కఅంతే.. జూన్లో లక్షకు పైనే ఖర్చు అని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఇకపోతే పదవ తరగతి పాసై న విద్యార్థుల ఇళ్లలో అంతకు రెట్టింపు ఆందోళన ఉంది. ఇంటర్ ఏ కాలేజిలో చేర్చాలి.. డే స్కాలర్నా, హాస్టల్లో నా.. అనే ఆలోచనతోపాటు, ఆయా కాలేజీల గుర్తింపు ను బట్టి విద్యార్థికి అక్షరాల లక్షపైనే ఖర్చవుతోంది. మరోవైపు ఈనెలలోనే సర్కారు మూడు రెట్లు కరెంటు బిల్లుల మోత మోగించడంతో సామన్యుడి పరిస్థితి అగ మ్యగోచరంగా మారింది. ఇంకోవైపు పెరిగిన నిత్యావస ర సరకుల ధరలు, కూరగాయల ధరల పెరుగుదలతో జూన్ మాసం, పేద, మధ్య తరగతి కుటుంబాల్లో ఓ వణుకు పుట్టిస్తోంది.

## ఏడాది కూటమి పాలనతో రాష్ట్ర ప్రజలకు ఒరిగింది శూన్యం




అన్నదాత సుఖీ భవ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆడబిడ్డ నిధి అమలు కాలేదన్నారు.వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకమని,వక్ఫ్ బోర్డు ముస్లింలకు సంబంధించిన బోర్డు,ఇందులో ముస్లింలు కానివారిని నియమించడం అన్యాయమని పేర్కొన్నారు.వక్ఫ్ బోర్డుకు దానం చేయాలంటే 5 సంవత్సరాలు ఇస్లాం ఆచరించి వుండాలనడం విడ్డూరమని తులసి రెడ్డి అన్నారు.టిడిపి కూటమి పాలనలో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిందన్నారు.అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రెడ్డి నిగార్ సుల్తానా మాట్లాడుతూ పార్టీలో అనుభవం కలిగిన తులసి రెడ్డి నాయకత్వంలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడాదిలోనే కూటమి పాలన అత్యంత బలహీన పడిందన్నారు.135 ఏళ్ళ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పాలనలోనే ప్రజాస్వామ్యం ఊపిరి పోసుకుంటుందని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి ప్రతిపక్ష వైసిపిపై విమర్శలు చేయడానికి పరిమితమైందనే విమర్శించారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా,డిసిసి మహిళా అధ్యక్షురాలు రెడ్డి నిగార్ సుల్తానా, సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్,సింగం రామకృష్ణా రెడ్డి,నరసింహులు,నాయకులు దారా పారేసీ,ఆర్.చెన్నకృష్ణ,రాజశేఖర్ నాయక్,అనిత,శంకరమ్మ, లక్ష్మీ,సీత, షర్మిలా,చరిష్మాలు పాల్గొన్నారు.

## అమరావతి జర్నలిస్ట్ క్రికెట్ టోర్నీ రాష్ట్ర విజేత కడప

విజయం సాధిస్తూ అమరావతి జర్నలిస్ట్ కప్ ను కడప జట్టు కైవసం చేసుకుంది.విజేత కడప జట్టు సభ్యులు బి.రామసుబ్బారెడ్డి కెప్టెన్(నేటి దినపత్రిక సూర్య బ్యూరో), భాస్కర్ రెడ్డి వైస్ కెప్టెన్(ప్రజాశక్తి),సురేంద్ర యాదవ్(10 టివి స్టాఫ్ రిపోర్టర్)రమణ రెడ్డి(వార్త),శేషు(పబ్లిక్ టుడే),మధు(నేటి దిన పత్రిక సూర్య),మాధవ్ రెడ్డి(సాక్షి), ఓబులేష్ (ఐ న్యూస్),జయ ప్రసాద్(సాక్షి), అరుణ్ కుమార్(మన జన ప్రగతి),షరీఫ్ పటాన్(బి ఆర్ కే న్యూస్),సురేష్(టీవీ 9),శ్రీనాథ్ రెడ్డి(కే టి వి ఎండి).

## చమర్తిని ఘనంగా సన్మానించిన వీరబల్లి మండల తెలుగు తమ్ముళ్లు







**రాజంపేట ,మేజర్ న్యూస్ :** కడపలో జరిగిన మహానాడు 27 28 29 తేదీలలో జరిగిన మహానాడుకు రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం నుండి భారీగా జన సమీకరణ చేసిన రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్మోహన్ రాజుకి నేడు బుధవారం రాజంపేట టిడిపి కార్యాలయం నందు వీరబల్లి మండలం అన్ని గ్రామాల నుండి వచ్చిన తెలుగు తమ్ముళ్లు భారీగా తరలివచ్చి చమర్తికి దృశ్యాలు వాకప్పి భారీ పూల మాలవేసిఘనంగాసన్మానించిన వీరబల్లి మం డలంతెలుగుతమ్ముళ్లు.అనంతరంచమర్తి మాట్లా డుతూప్రతిఒక్కపసుపు సైనికులకు నాయకులకుకార్య కర్తలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలపడం జరిగి నది. అంతేకాకుండా వీరబల్లి మండలంలో అందరూ కలిసికట్టుగా పనిచేసే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో టిడిపి జెండా రేపరేపలాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి మండల టిడిపి అధ్యక్షులు. టిడిపి ముఖ్య నాయకులు. కార్యకర్తలు తెలుగు తమ్ముళ్లు పాల్గొనడం జరిగినది.



## ములకలచెరువులో కదం తొక్కిన వైసీపీ శ్రేణులు

### – ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

**ములకలచెరువు,మేజర్న్యూస్ :** వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధినాయకత్వం పిలుపు మేరకు బుధవారం తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆధ్వర్యంలో ములకలచెరువులో జరిగిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి వైసీపీ శ్రేణులు పోటెత్తాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచార న్నారు.రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తోందని విమర్శించారు.కూటమి ఏడాది పాలనలో ప్రజలకు కష్టాలు తప్ప ఒరిగిందేమీ లేదన్నారు.ఈ కార్యక్ర మంలో బి.కొత్తకోట మండలం మాజీ ఎంపీపీ ఖలీల్ అహ్మద్,నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డి హరి,హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కంచి బలరాం రెడ్డి,బి.కొత్తకోట మండలం అధ్యక్షుడు ప్రదీప్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు సి.ఆర్ చిన్నికృష్ణ,ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ నాగార్జున రెడ్డి,మాజీ రెండో సచివాలయం కన్వీనర్ వరప్రసాద్,వైసీపీ సీనియర్ నాయకుడు





భీమగాని ప్రభాకర్ రెడ్డి,మలకలచెరువు మండలం జనరల్ సెక్రెటరీ నరసింహనాయుడు,పి టి ఏం ఎంపీపీ మహమ్మద్,కో–ఆప్షన్ మెంబర్ నాసర్,ఆర్. సి.ఈశ్వర్ రెడ్డి,జిల్లా ప్రచార కార్యదర్శి ఆయుబ్ బాషా,వైసిపినాయకులుబసిరెడ్డి,నక్క సంతోష్,రాయల్ సలీం,సంకు సబ్జీ,తుమ్మ గింజల జనార్ధన్,పాగొండ రఫీ,సద్దాం,సాయి అంజమ్మ, ఇందరమ్మ కాలనీ కరుణాకర్,ప్రదీప్,జి.చాంద్ బాషా,బాజాజన్ ఆరు మండలాల ప్రజా ప్రతినిధులు,వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యతను పాటించాలి



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలంప్రభుత్వ ఆదేశాలు మేరకు ఈరోజు మండల స్థాయి వంట ఏజెన్సీ వారి కి శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం మీద ఒకరోజు ట్రైనింగ్ ప్రోగ్రాం మండల విద్యాశాఖ అధికారి ఎం. ఈశ్వరయ్య గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి,మాస్టర్ ట్రైనర్స్ అమరావతి, వెంకటసుబ్బయ్య లు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు గ్రహీత వెంకటేశ్వర్లు లు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం కార్యక్రమం అత్యంత పారదర్శకంగా, నాణ్యతతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని మరియు వంట చేసే సమయంలో ప్రభుత్వ సూచనలు తప్పనిసరిగా పాటించి విద్యార్థులకు రుచికరమైనటువంటి భోజనాన్ని ఏర్పాటు చేయాలని తెలియచేయడం జరిగింది. వంట ఏజెన్సీ వారు పాఠశాల ప్రారంభం కు ముందే వంటశాల శుభ్రం చేసుకొని, ప్రతి రోజు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి అని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి పార్టీ మండల సీనియర్ నాయకులు లారీ సుబ్బరాయుడు, బాలు రామాంజనేయులు పాల్గొని ఈ విద్యా సంవత్సరంనుంచివిద్యార్థులకుఉచితటెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్,

## ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ ఈశ్వరయ్య వెల్లడి

డిక్షనరీ, బూట్లు పేద విద్యార్థుల కు ఉచితంగా అందిస్తుంది, అలాగే తల్లికి వందనం ద్వారా ఒక కుటుంబం లో ఎంత మంచి ఉంటే అంతమందికి 15వేల రూపాయలు, స్కాలర్ షిప్, విదేశీవిద్య వంటి పథకాలతో దేశంలో ఏ రాష్ట్రము లో లేని విదంగా చంద్రబాబు గారి ప్రభుత్వం సంక్షేమ పథకాలతో అభివృద్ధిలో ముందుకు పోతున్నది. అలాగే ప్రభుత్వ పాఠశాలలో, హాస్టల్ మరియు గురుకుల పాఠశాల లో చదివేటువంటి విద్యార్థులకు భోజనం కోసం సన్న బియ్యం అందించడం జరుగుతున్నది.కావున ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ ఉపయో గించుకొని శారీరక మానసిక అభివృద్ధి సాధించడానికి వంట ఏజెన్సీ వారు ఉపాధ్యాయులు తమ వంతు తోడ్పాటు అందించాలని తెలియజేయడమైనది. వంట ఏజెన్సీ వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా కృషి చేయాలని తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమం లో వంటల పోటీలు నిర్వహించి ఎంఈఓ ఈశ్వరయ్య బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈకార్యక్రమంలోమండలంలోనివంటఏజెన్సీ వారు ముజఫర్,రెడ్డమ్మ,ఈశ్వరమ్మ,సిఆర్ఎంటిలు చంద్రశేఖర్, విజయలక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్ గంగాదేవి లు పాల్గొనడం జరిగింది.



# దళిత నాయకుని అవమానించిన సీఐ యుగంధర్‌ని సస్పెండ్ చేయాలి

- ఫ్రెండ్లీ పోలీస్ అంటే దళిత నాయకుని అవమానించడమా
- సీఐ తీరుకు నిరసనగా సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు

ప్రజా సంఘ నాయకులు



**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ దళిత నాయకుడైన సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ ను స్టేషన్లోకి రావద్దు నువ్వు వస్తే నేను న్యాయం చేయను నువ్వు ముందు బయటకు పో అని అవహేళనగా , మాట్లాడడం తక్కువ కులం వాడని కులహీనంగా చూడడం మంచి పద్ధతి కాదని పీలేరు ప్రజా సంఘ నాయకులు అభిప్రాయపడ్డారు బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాకు అన్యాయం జరిగింది మాకున్యాయం చేయండి అంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులు పట్ల దురుసుగా ప్రవర్తించడం అవహేళనగా మాట్లాడటమేనా ఫ్రెండ్లీ పోలీస్ అంటే అని వారు ప్రశ్నించారు ప్రజా సమస్యల పైన పోరాటం చేసే దళిత నాయకులు అంటే నీకెందుకు అంత కక్షని సీఐ యుగంధర్ ని వారు ప్రశ్నించారు బాధితులకు మీరు న్యాయం చేస్తుంటే ఎందుకు వారు కమ్యూనిస్టు నాయకుల్ని ఆశ్రయించారని వారు అన్నారు పోలీస్ స్టేషన్లోకి రావద్దు అనే అధికారం మీకు ఎవరు ఇచ్చారని పోలీస్ స్టేషన్ ఏమైనా మీ జాగీరా అని వారు ప్రశ్నించారు పోలీస్ స్టేషన్ అంటే ప్రజలు ఎవరైనా వారి సమస్యలు పరిష్కరించుకునేందుకు వస్తుంటారని అలాంటిది కుల హీనంగా చూడటం అవహేళన చేయటం పౌరుల హక్కులకు భంగం కలిగించడమేనని వారన్నారు అదేవిధంగా కుల హీనంగా చూడటం కూడా చట్టరీత్యా నేరమని అతని మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ విషయంపై జిల్లా కలెక్టర్ గారికి కూడా ఫిర్యాదు చేసామని ఆయనతోపాటు మానవ హక్కుల కమిషన్, ఎస్సీ ఎస్టీ కమిషన్, గౌరవ హోం మంత్రి, రాష్ట్ర డిజిపి గారికి కూడా ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలియజేశారు వెంటనే సీఐ యుగంధర్ ని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా నిరసనలు తెలియజేయడంతో పాటు పీలేరు పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన దీక్షలు చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ ,మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుమ్మల ధరణి కుమార్, ఏపీ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట రామయ్య,ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు, బండి ఈశ్వర్ ఆటో యూనియన్ నాయకులు బోధేశా వల్లి,బాధితులు నందిని, జనార్ధన్, నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ విషయంపై సీఐ యుగంధర్ వివరణ కోరగా ఎవరైనా స్టేషన్ కి రావచ్చని, ఫిర్యాదు చేయొచ్చని, స్వేచ్ఛగా మాట్లాడచ్చని, వారి సమస్యలను తెలుపవచ్చని ఆయన తెలిపారు.

# మాట తప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి త్రీవ విమర్శ

**పీలేరు మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భాధ్యతలు చెప్ప ట్టి సంవత్సరం కావస్తున్నా ఆరు గ్యారెంటీ లో ఉచిత గ్యాస్ సిలిండర్ల తప్ప మిగిలిన ఐదు గ్యారెంటీలు గాలికి వదిలేశారు అని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి త్రీవంగా విమర్శించారు.బుధవారం ఉదయం పీలేరు లో నియోజకవర్గం స్థాయి వైసిపి నాయకుల,కార్యకర్తల, అభిమానుల వెన్ను పోటు కార్యక్రమం జరిగింది. మదనపల్లె రోడ్డు ద ర్గా నుండి యంఆర్ఓ కార్యాలయం వరకు బారి ఊరేగింపు జరిగింది.యంఆర్ఓ భీమేశ్వర కు వినతిపత్రం ఇచ్చారు.అనంతరం చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే ఎవరు ఊహించని విధంగా సుమారు 4 లక్షల మంది వాలెంటిర్ల నియ మించారు. 4 లక్షల ఇళ్లు మంజూరు చేశారు. రాష్ట్రం వ్యాప్తంగా సచివాలయలు, రైతు భరోసా కేంద్రాలు,నాడు నేడు పథకం కింద నూతన భవనాలు,విలేజ్ వైద్య శాలలు, ప్రతి సంవత్సరం విద్యార్థులు తల్లులకు డబ్బులుమంజూరు, మద్యం దుకాణాలు గ్రామాలకు దూరంగా, రజకులకు, దర్జీ పని వారికి, నాయిని బ్రాహ్మణ కు,ఆటో కార్మికులకు సంవత్సరానికి 10000 రూపాయలు మంజూరు చేశారు అని ఆయన తెలిపారు.అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం నుండి లక్షల కోట్ల రూపాయలు తీసుకువచ్చారు అని ఒక్క రూపాయి కూడా పేద ప్రజల కోసం ఖర్చు చేయలేదుఅని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్ర అప్పులో పాలు అయిందని వాటిని తీర్చుటకుడబ్బులుచాలటంలేదు అని ఆయన పైన నిందలు వేస్తున్నారు అనిఇప్పటికేటిడిపికార్యకర్తలలోనిరాశా పెరిగిందని.నేను శాసన సభ్యుడు ఉన్నప్పుడు 12 మందినిపీలేరు నియోజకవర్గం చెందిన వారిలో రాష్ట్ర స్థాయి లో నియమించాను అని ప్రస్తుతం శాసనసభ్యుడు ఒక్కడైరెక్టర్‌పదవినికూడాఇపించలేకపోయారుఅని చింతల రామ చంద్రారెడ్డితెలిపారు. ఈకార్యక్రమంలో పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి, జడ్పిటిసి ఏటి రత్నశేఖర్ రెడ్డి, సర్పంచ్ డాక్టర్ హబీబ్ భాషా, ఇక్బాల్ అహ్మద్, తిమ్మారెడ్డి, షేక్ కలీం, జయరామయ్య , ప్రవీణ్ బోన్సే మహిళా విభాగం అధ్యక్షురాలు మహిత ఆనంద్, సపురా, ఆవిద్, పాల్గొన్నారు



# కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై బగ్గుమున్న వైసిపి నాయకులు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు: అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటితో ఏడాది అయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వెన్నుపోటు దినం రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలు అభిమానులు నాయకులతో కలిసి కోడూరు వైఎస్ఆర్సిపి కార్యాలయం నుండి మొదలయ్యి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం 'బాబు షూరిటీ మోసం గ్యారంటీ' హామీల బాధ్యత నాది అన్న పవన్ నువ్వెక్కడ' అంటూ పలు నినాదాలు చేసుకుంటూ తహసీల్దర్ కార్యాలయం వరకు ఆర్ఐ కి వినతిపత్రం సమర్పించి అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రాష్ట్రంలో లోకేష్ సారధ్యంలో రెడ్బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ శాంతి భద్రతలు గాలికి వదిలేసారని, ఏడాది పాలనలో రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు టార్గెట్గా పలు అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా మహిళలు చిన్నారులపై అఘాయిత్యాలు పెరిగిపోయా యని, వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రూపొందించిన సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేసి, ఎక్కడ చూసినా అడ్డు అదుపు లేకుండా అవినీతికి పాల్పడుతూ, రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా చేసి ఏడాది కూడా గడవకముందే రాష్ట్ర ప్రజలపై భారం మోపుతూ ఒకటిన్నర లక్ష కోట్లు అప్పు చేశారని, సూపర్ సిక్స, సెవెన్ అంటూ అలీవిగాని హామీలు ఇచ్చి, చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే వాటిని గాలికి వదిలేసి ఇచ్చిన హామీలకు చిల్లు పెడుతూ అన్ని వర్గాలను వంచించారని, ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు 1500 ఇస్తానని మాట తప్పారు ,యువగలం కింద నిరుద్యోగులకు ప్రతినెల 3000 ఇస్తానని మాట తప్పారు ,ఉచిత బస్సు అదిగో ఇదిగో అంటున్నారు కానీ అమలు చేయడం లేదు,50 ఏళ్లకే పెన్షన్ ఇంతవరకు అమలు చేయలేదు, రైతు భరోసా కింద ఏడాదికి 20,000 అన్నారు ఈ ఏడాది సీజన్ వస్తున్న అమలు కాలేదు ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగం,వైద్యరంగం, వ్యవసాయ రంగం, పోలవరం విధ్వంసం, ప్రభుత్వ ఉద్యోగుల ఆశల ఆవిరి చేస్తూ, ఇలా ప్రతి వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూ పాలన సాగిస్తున్నారని ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఇచ్చిన హామీలు అమ్ములు చేయాలని లేనియెడల రాబోయే రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అలాగే నియోజకవర్గ ఉద్యమాలు ఊపొందుకుంటాయని ప్రతి ఒక్క వైఎస్ఆర్సిపి కార్యకర్తకు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో అండగా ఉంటామని వైయస్సార్సీపీ రాష్ట్ర అధికారప్రతినిధినియోజకవర్గఇన్చార్జ్ మాజీ శాసన సభ్యులుకొరముట్లశ్రీనివాసులుఅన్నారు. ఈ కార్యక్రమంలో కడపపార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు కొండూరు అజయ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వజారెడ్డి,ఉపసర్పంచ్ శివ సాయి,రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లెంభరత్‌కుమార్‌రెడ్డి,జిల్లాయువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి, జిల్లా కోఆప్షన్ నెంబర్, అన్వర్ భాష, గుత్తి రెడ్డి హరినాథ్‌రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సుబ్బరామరాజు, జడ్పిటిసి రత్నమ్మ, సర్పంచ్ బుడిగి శివయ్య, హరికృష్ణ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, మండల నాగేంద్ర, సీనియర్ నాయకులు కౌరెడ్డి సిద్దయ్య, మాజీ జెడ్పిటిసి రాజేశ్వరమ్మ, ఎంపీటీసీలు రౌఫ్,బండారు మళ్ళి,పుష్పలత, షఫీ, ఆంజనేయులు, రత్తయ్య, కరిముల్లా, ఫరూక్, సిద్దు రాయల్, ధనుంజయ నాయుడు, పోలిన శ్రీనాథ్, మరి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.





# 601 మొబైల్ ఫోన్లు రికవరీ

▸ 2 నెలల వ్యవధిలో సుమారు 1 కోటీ 20 లక్షల విలువ మొబైల్ ఫోన్లు బాధితులకు అందజేత

▸ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా పోగొట్టుకున్న మరియు దొంగలించబడిన మొబైల్ ఫోన్లపై ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. బుధవారం నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం 1 నెల రోజుల వ్యవధిలో మొబైల్ ఫోన్ల ను అన్నమయ్య జిల్లా సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎస్.మహమ్మద్ అలీ, మరియు టెక్నికల్ అనాలిసిస్ వింగ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ టి.జాన్ జోసఫ్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ సిబ్బంది ప్రత్యేక బృందాలు సంయుక్తంగా 601 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు ఆయన తెలిపారు. వాటి యొక్క విలువ సుమారు 1 కోటీ 20 లక్షల రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 7 విడతలలో 1627 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగింద న్నారు. వాటి విలువ సుమారు 3 కోట్ల 16 లక్షల రూపాయలు ఉంటుం దన్నారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇప్పటివరకు 1627 మొబైల్ ఫోన్లు నీకు ఎవరే చేయడం జరిగిందని, వాటి విలువ సుమారు 3 కోట్ల 16 లక్షల రూపాయలు ఉంటుందన్నారు.జిల్లాలో మొబైల్ ఫోన్ పోతే జిల్లా పోలీస్ వాట్సాప్ నెంబర్ 8688830012కు అని మెసేజ్ చేసిన వెంటనే మీరు ఒక గూగుల్ లింకు ను రిసీవ్ చేసుకుంటారన్నారు. ఆ లింకును క్లిక్ చేసి మీ యొక్క వివరములు మరియు మీ మొబైల్ యొక్క ఈ ఎం ఈ ఐ నంబర్ లు మొదలగు వివరములను తెలియపరుస్తూ ఆ మొబైల్ ను కొన్న బిల్ పేపర్, లేదా మొబైల్ బాక్స్ ను మీరు అప్లోడు చేసి సబ్మిట్ చేయవలెనన్నారు. బాధితులు పోగుట్టుకున్న మొబైల్ ఫోన్ల యొక్క వివరాలను బట్టి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, వాటిని వెతికి సేకరించి ఎటువంటి రుసుము చెల్లించనక్కరలేకుండా బాధితులకు అందజేస్తు న్నామన్నారు. ప్రస్తుత కాలంలో సమాచార చేరవేతకు, వినోదానికి, విజ్ఞానం కొరకు, ఇతర అత్యవసర సమాచారం కోసం మొబైల్ ఫోన్లు ఎంతో ఉపయోగపడుతున్నాయి. చాలా సందర్భాల్లో ప్రజలు తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకోవడం లేదా దొంగలింపబడటం వలన చాలా ఇబ్బందులను ఎదు ర్కొంటున్నారు. వాటిలో వ్యక్తిగత, బ్యాంకు, ఇతర గోప్యమైన వివరాలు ఉండవచ్చు. నేరస్తులు వాటిని దుర్వినియోగ పరచవచ్చు. ఈ క్రమంలో ఏమి చేయాలో దిక్కు తోచలేని పరిస్థితుల్లో బాధితులు పోలీసు వారిని ఆశ్రయిస్తున్నారు.

**తీసుకోవలసిన జాగ్రత్తలు :** మొబైల్ ఫోను పోయినట్లయితే మీ యొక్క మొబైల్ నెంబర్ ను వెంటనే ఆలస్యం చేయకుండా బ్లాక్ చేయాలన్నారు. మీ యొక్క మొబైల్ పాస్వర్డ్ , ఫోన్ పే, గూగుల్ పే, పేటియం, మరియు ఇతర బ్యాంకు అకౌంట్స్ కు సంబంధించిన వివరాలను బ్లాక్ చేపించాలన్నారు. మొబైల్ ఫోన్ పోగుట్టుకున్నను లేదా దొంగలించబడినా మీరు వెంటనే అన్నమయ్య జిల్లా వాట్సాప్ నెంబర్ 8688830012 కు గాని లేక సెయిర్ పోర్టల్ నందు మీరు కంప్లైంట్ రైజ్ చేయవలెను.సెల్ ఫోన్ దుకాణం నిర్వాహకులైనా, వ్యక్తులైనా ఎవరైనా సరే అపరిచితులు అమ్మే ఫోన్లను కొనుగోలు చేయరాదు, అమ్మేవారు పరిచయస్తులైనా సరే బిల్లులు, సంబంధిత మొబైల్ ఫోన్ వివరాలు కల్గిన బాక్సు ఉంటేనే కొనుగోలు చేయాల న్నారు.అపరిచితులతో ఫోన్ కొనడం వల్ల ఇటు సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు అటు కొన్న వ్యక్తి కూడా నష్టపోతాడని గుర్తిం చాలన్నారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు, తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిస్సా తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల నుండి కూడా మొబైల్ ఫోన్ల ను రికవరీ చేయడం జరిగిందన్నారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు, మొబైల్ ఫోన్లు రికవరీ చేసి వారికి అందజేయడంతో బాధితులు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుకు అన్నమయ్య జిల్లా పోలీసు యంత్రాంగానికి కృత్షతలు తెలిపారు. మొబైల్ ఫోన్ల ను రికవరీ చేసి బాధితులకు అందజేయడంలో కృషి చేసిన సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎస్.మహమ్మద్ అలీ, టెక్నికల్ అనాలసిస్ వింగ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ టి.జాన్ జోసప్, సైబర్ క్రైమ్ సిబ్బంది, మొబైల్ రికవరీ బృందాలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సిబ్బందికి రివార్డ్స్ ఇచ్చి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు.పిరాజారమేష్, కె.రాజారెడ్డి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ యం. తులసీరాం, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు మధు, రాఘవ రెడ్డి , మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్, శంకర మల్లయ్య , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, పెద్దయ్య, ఇతర పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# చౌక దుకాణాలను తనిఖీ చేసిన తహసిల్దార్

▸ బియ్యం పంపిణీలో తేడా వస్తే కఠిన చర్యలు తప్పవు ▸ 65 ఏళ్లు పైబడిన వారికి ఇంటి వద్దనే పంపిణీ ▸ తహసిల్దార్ నరసింహ కుమార్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి పట్టణంలోని పలు చౌక ధరల దుకాణాలను మంగళవారం తహసిల్దార్ నరసింహ కుమార్ ఆకస్మిక తనిఖీలు చేశారు. తనిఖీల సందర్భంగా కొన్ని దుకాణాల్లో లబ్ధిదారులకు ఇవ్వాల్సిన బియ్యంలో తేడాలు ఉన్నట్టు గుర్తించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ లబ్ధిదారులకు కేటాయించిన మొత్తం బియ్యంలో కొంత భాగాన్ని పట్టుకుని వేరేకు మళ్లించడం పూర్తిగా అక్రమం ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవు అని స్పష్టం చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా అమలవ్వాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా 65 సంవత్సరాలు నిండిన వృద్ధులు, దివ్యాంగులపై ప్రత్యేక దృష్టితో ప్రతి నెలా వారికి ఇంటి వద్దకే బియ్యం పంపిణీ చేయాలి అని ఆయన ఆదేశించారు.అదే విధంగా, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు, మరణించిన లబ్ధిదారుల వివరాలు సేకరించాలన్నారు. దీనికి సంబంధించి ప్రతి కార్డు హోల్డర్ చిరునామా వివరాలు స్థానిక సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ వద్ద ఉండే పెన్షన్ లిస్టు ఆధారంగా సరిచూడాలి అని సూచించారు. ప్రతి న్యాయమైన లబ్ధిదారుడికి పూర్తి మోతాదులో నాణ్యమైన బియ్యం అందించాలనే లక్ష్యంతో చర్యలు చేపడుతున్నాం. ప్రజల హక్కులను కాపాడటమే అధికారుల బాధ్యత అని అన్నారు.



# వైసీపీ నాయకులు వెన్నుపోటు దినోత్సవం జరుపుకోవడం సిగ్గుచేటు



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు టీడీపీకార్యాలయంలో బుధ వారం తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ జయచంద్రా రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక టీడీపీ నాయకులు విలేకరుల సమా వేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అబద్ధాలు, మోసపూరిత మాట లతో గద్దెనెక్కి ప్రజావేదిక కూల్చింది మొదలు ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ రాష్ట్ర ప్రజలకే కాక తల్లి, చెల్లికి కూడా స్వేచ్ఛ లేకుండా వెన్ను పోటు పొడిచి, దౌర్జన్యాలు, అక్రమాలతో రాజారెడ్డి రాజ్యాంగం నడిపిన మీరు, టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛగా ఉంటే అది ఓర్చు కోలేక.. వైసీపీ నాయకులు గొడ్డలి పోటు మరిచిపోయి వెన్నుపోటుదినంజరుపుకోవడం హాస్యాస్పదం అని బీసీ సెల్ రాష్ట్ర అధికారప్రతినిధి గుత్తి కొండ త్యాగరాజు, పార్లమెంట్ కార్యదర్శి ఎర్రగుడి సురేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కెవి రమణ, మాజీ ఎంపీపీ సిగి నరసింహులు, మాజీ వైస్ ఎంపీపీనర్సింహారెడ్డి, రాజంపేట పార్లమెంటు మహిళా కార్యదర్శిగంగాదేవి,మాజీ ఎంపీటీసీ రమణారెడ్డి,మహిరాచాన్‌భాష, కట్టా నాగ రాజు,వేణుగోపాల్, శ్రీనివాసులు, ఎర్రంరెడ్డి, రెడ్డప్ప, శంకర, పాస్టర్ శీను, పవన్, కృష్ణప్ప, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరం మొక్కలను నాటుదాం భూతాపాన్ని తగ్గించుకుందాం



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బిజెపి నాయకులు పోతు గుంట రమేష్ నాయుడు మొక్కలు నాటారు. రాజంపేట లోని రాంనగర్‌లో జూన్ 5వ తారీఖున ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కల నాటడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యం పాటించాలని వారన్నారు. ప్రతి ఒక్కరం మొక్కలను నాటుదాం.భూతాపాన్ని తగ్గిం చుకుందాం.పుడమితల్లిని కాపాడు కుందాం. ఆకుపచ్చని ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించుకుం దాం. స్వచ్ఛ మైన పర్యావరణం మనకు మంచి జీవితం ఇవ్వడంతో పాటు ,పిల్లల భవిష్యత్తు కూడా అద్భుతంగా ఉంటుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధులు పట్టుపోగుల ఆదినారాయణ, పట్టణ అధ్యక్షులు వివి రమణ,పట్టణ ఉపాధ్యక్షులు పి మహేష్, స్థానిక నాయకులు నాగేంద్ర, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో 6న సర్వసభ్య సమావేశం



ఎంపీడీవో గౌస్ బాషా

**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట ఎంపీడీవో కార్యాలయంలో జూన్ 6వ తేదీ మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మండల సమావేశానికి అన్ని శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు సిబ్బంది తప్పక హాజరు కావాలని అలాగే సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు ఈ మండల సమావేశంలో అన్ని శాఖలపై చర్చలు ఉంటాయని ఆయన తెలిపారు.

## వాల్మీకిపురం మార్కెట్ కమిటీ నూతన పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకారం



**వాల్మీకిపురం మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా వాల్మీకి పురం రైతు మార్కెట్ కమిటీ నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకా రం వాల్మీకిపురం మార్కెట్ యార్డ్ ఆవరణలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.వాల్మీకిపురం ఇందిరమ్మ కాలనీ నుండి కూటమి ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, మహిళలు, నల్లారి అభిమానులు ర్యాలీగా పట్టణంలోని రైతు మార్కెట్ యార్డ్ కు చేరుకున్నారు.అనంతరం సంబంధిత అధికారులు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా కోసూరి చంద్ర మౌళి,వైస్ చైర్మన్ షేక్ నౌషాద్ అలీ, సభ్యులుబి.జయవర్ధిని,బి. అనసూయ, ఎన్. భయ్యా రెడ్డి, డి ప్రభాకర్, ఎస్ కె తాహిర్ అలీ, విజయలక్ష్మి, ఎస్. బావ జాన్, బి రాధ, పి శ్రీనివాసులు, జి సాలమ్మ, ఎం భారతి, పి కాంత్ రాజ్, టీ మోబినా, డైరెక్టర్ లతో పాటు శెట్టిపల్లి సర్పంచ్ తో పాటు పలువురు సంబంధిత అధికారులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ శాసనసభ్యులు కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. వాల్మీకిపురం మార్కెట్ యార్డ్ పాలకవర్గం నియమించడం హర్షనీయ మని, సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుందన్న నమ్మకం ఉందని అన్నారు. ఒకరికొకరుసహకరించుకుంటేఅభివృద్ధి సాధ్యపడుతుం దని కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించాలని మూడు పార్టీల ఏకైక నిర్ణయం అని స్పష్టం చేశారు. రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, పంట కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాల కల్పనకు మార్కెట్ కమిటీఆదాయపెంపునకుడైరెక్టర్లుసహకరించాలని కోరారు.ఈ మార్కెట్ కమిటీ పాలకవర్గం గతంలో ఒక సంవత్సరం పాటు కొనసాగేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండేళ్లు పొడిగించారని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాలు మహిళలు నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జగన్ పెద్ద వెన్నుపోటు దారుడు



– జనసేన నాయకులు అతికారి కృష్ణ

**రాజంపేట మేజర్‌న్యూస్:** పెద్ద వెన్నుపోటు దారుడు అయినటువంటి జగన్ మోహన్ రెడ్డి ఈరోజు వెన్నుపోటు దినం నిర్వహించాలని వైసీపీ నాయకులకు హుకుం జారీ చేయడం హాస్య స్పదంగా ఉందని జనసేన రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతికారి కృష్ణ దుయ్య పట్టారు.బుధవారం ఆయన రాజంపేటలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుని ప్రజలందరూ సుఖశాంతులతో ఉన్న తరుణంలో ఈరోజు ఒక వెన్నుపోటు దారుడే వెన్నుపోటు దినం నిర్వహించడం పట్ల ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. జగన్ ఐదేళ్ల పాలనలో వ్యవస్థలన్నింటిని సర్వనాశనం చేశారని ఆరోపించారు. ఈరోజు మా నాయకుడు జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ ద్వారా మారుమూల గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఈ సందర్భంగా ఈరోజు ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వాడవాడలా ప్రజలు మహిళలు స్వచ్ఛందంగా సంబరాలు చేసుకుంటున్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం వెన్నుపోటు దినం పేరుతో వైస్ఎ నాయకులనుకార్యకర్తలనురోడ్లపైకిపంపించిప్రజలను ఇబ్బందులు గురిచేస్తూ ర్యాలీలు నిర్వహించడం దారుణం అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వాన్ని చూసి పరిపాలన ఏ విధంగా చేయాలో ప్రజలకు ఎలాంటిపథకాలు ఎలాంటి సేవలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలో తెలుసుకోవాలనిహితవుపలికారు.రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయినప్పుడు ముంపు గ్రామాల్లో పర్యటించకపోవడం దారుణమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ మాఅధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మారుమూల గ్రామాలకులో సెక్యూరిటీ ప్రాబ్లం అయినప్పటికీ ముంపు గ్రామాల్లో పర్యటించి వారి బాధలను గోడును తెలుసుకొని హామీలు ఇచ్చి వెళ్లారన్నారు. ఇచ్చిన హామీల మేరకు మళ్ళీ వారం రోజుల క్రితం జన సేన నాయకులను, అధికారులను ఆ గ్రామాలకు పంపించి ప్రత్యేక నివేదికలు తయారుచేసి పంపించాలని చెప్పడం చూస్తే మారుమూల గ్రామాల్లోని ప్రజల కు పవన్ కళ్యాణ్ ఏ విధంగా సేవలు అందిస్తున్నారు వైసీపీ నాయకులు తెలుసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా మహిళల కు ముగ్గుల పోటీలు నిర్వహించి పట్టుచీరలు బహుకరించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గురివిగారివాసు, కొట్టే శ్రీహరి, ఆకుల చలపతి తోపాటు పలువురు జనసేన నాయకులు వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వెన్నుపోటు దినం పేరుతో వైసీపీ శ్రేణుల నిరసన

– రాజ్య సభ సభ్యులు మేడా రఘు నాథ రెడ్డి

– వైసీపీ ఎమ్మెల్యే ఆకేపాటి అమర నాథ రెడ్డి లు నిరసన ర్యాలీ



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట పట్టణంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైసీపీ నేతలు వెన్నుపోటు దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ రాజ్య సభ సభ్యులు మేడా రఘు నాథ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యే ఆకేపాటి అమర నాథ రెడ్డి తదితరులు ఆధ్వర్యం వహించారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న వైసీపీ శ్రేణులతో కలిసి పాత బస్ స్టాండ్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిం చారు.ఈ ర్యాలీలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేసారు.ర్యాలీ అనంతరం సబ్ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అరాచకం,అవినీతి,దోపిడి దినంగా చేసుకోండి

టిడిపి రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తులసీ ధర్ నాయుడు



**తంబళ్లపల్లె జూన్ 4 మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు ఏడాదిగా స్వేచ్ఛగా సుఖంగా జీవిస్తున్నారని వైకాపా ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని వారు అవినీతి, అక్రమాలు, దోపిడి దినం చేస్తే బాగుంటుందని టిడిపి రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు హితవు పలికారు. బుధవారం ఆయనవిలేకరులతోమాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ దాసరపల్లి జయ చంద్ర రెడ్డి, సమన్వయకర్త సేడ్ మల్లికార్జున నాయుడులసారథ్యంలోఅభివృద్ధిలో పరుగులు పెడుతోందని వైకాపా తగుదునమ్మా అంటూ ఉనికి కోసం చేస్తున్న ఆందోళన పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. ఐదేళ్ల రాక్షస పాలన ను ప్రజలు చెంప చెల్లుమనిపించి ప్రతిపక్ష హోదా లేకుండా చేసినా వైకాపాకు బుద్ధి రాలేదని రాబోయే 30 ఏళ్లు కూటమి ప్రభుత్వానికి డోఖా లేదని ధీమాగా చెప్పారు. తంబళ్లపల్లెలో సైతం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా కు శృంగ బంగం తప్పదని తెలుగుదేశం విజయధంకా మోగించడం ఖాయమన్నారు.

## కోర్కెలు తీర్చే కల్పవల్లి,వరాలిచ్చే తల్లి కోర్టులో గంగమ్మ

– అమ్మవారి సేవలో వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి అర్.శ్యామల,నిస్సార్ అహ్మద్

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** వరాలిచ్చే తల్లి,కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి కోర్టులో గంగమ్మ అని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ కొనియాడారు.మదనపల్లిలో జరుగుతున్న కోర్టులో గంగమ్మ జాతరలో భాగంగా వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి అర్.శ్యామలతోపాటు నిస్సార్ అహమద్ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ కోరిన భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా కోర్టులో గంగమ్మ ప్రసిద్ధి కెక్కిందని,నిత్యం భక్తుల పూజలు అందుకునే గంగమ్మకు ప్రతి సంవత్సరం వైభవంగా జారత నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు.వందల సంవత్సరాల క్రితం గంగమ్మ ఆలయం వెలసిందని,మదనపల్లె పట్టణ ప్రజానీకం గంగమ్మకు నిత్యం పూజలు చేసి భక్తిశ్రద్ధలతో కొలుస్తారని మదనపల్లె పట్టణం ,రూరల్ మండలంలోని ప్రజలు ఏదైనా శుభకార్యాలు తలపెట్టిన సమయంలో కోర్టులో గంగమ్మను దర్శించుకుని వెళ్తే ఆ పని కోరిన విధంగా జరుగుతుందనేనమ్మకంవుందని తెలిపారు. కోర్టులోగంగమ్మనుదర్శించుకోవడం పూర్వ జన్మసుకృతంఅనివైసిపిరాష్ట్ర అధికార ప్రతినిధి అర్.శ్యామల అన్నారు.వెన్నుపోటు దినం సందర్భంగా కోర్టులో గంగమ్మను దర్శన భాగ్యం కలగడం ఎంతో గొప్పగా వుందని,ఆ దైవమే ఇక్కడికి రప్పించిందని సంతోషం వ్యక్తంచేశారు.కార్యక్రమంలోవైసిపి నాయకులుదండుశేఖర్‌రెడ్డి,యువ నాయ కులు పవన్ తేజ,శారదా రెడ్డి,మహేష్, నాగమణి, హబీబ్,శ్యామలమ్మ,మహేష్ కొత్తపల్లె,ఖిజార్ ఖాన్,యూనస్ తదితరులు గంగమ్మను దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## నర్రెడ్డి తులసి రెడ్డిని సన్మానించిన ఎస్.రెడ్డి సాహెబ్



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పర్యటనకు బుధవారం విచ్చేసిన ఏపిసిసి ముఖ్యప్రధాన కార్యదర్శి నర్రెడ్డి తులసి రెడ్డిని తన కార్యాలయానికి ఆహ్వా నించి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పార్టీ నాయకులతో కలిసి శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా వారు ఇరువురు కాసేపు ప్రస్తుత రాజకీయాలపై చర్చించారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో వర్ధమాన రాజకీయ నాయ కులకు తులసిరెడ్డి మార్గదర్శి అన్నారు. ఆయన ప్రసంగాలు ఎంతో ఉత్తేజ పూరి తంగా ఉంటాయన్నారు.ప్రస్తుత ఏపీసిసిలో ఆయన క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారని, అటువంటి నాయకుల సారధ్యంలో తామంతా కష్టపడి పనిచేసి 2029 ఇటు రాష్ట్రంలో,అటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ .కె.బాషా,మీనా కుమారి,సింగం రామ కృష్ణా రెడ్డి,మహబూబ్ పీర్,ముబారక్ ఖాన్, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులో గంగమ్మను దర్శించుకున్న బెల్లె హారతి,బెల్లె రెడ్డి ప్రసాద్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లెలో వెలసిన కోర్టులో గంగమ్మ జాతర అత్యంత వైభవంగా జరుగుతోంది. అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఇందులో భాగంగా బుధవారం కురువంక ఎంపీటీసీ బెల్లె హారతి,టిడిపి నాయకులు, కురబ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లె రెడ్డి ప్రసాద్ కుటుంబ సభ్యులు అమ్మ వారినిదర్శించుకున్నారు.అనంతరం అర్చ కులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోర్కెలు తీర్చేకల్పవల్లి,వరాలిచ్చేతల్లిగా కోర్టులో గంగ మ్మప్రసిద్ధిగాంచారన్నారు.ప్రతిఏడాది ఈ జా తరఅత్యంతవైభవంగాజరుగు తుంద న్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాల్లోనే కోర్టులో గంగ మ్మజాతరకుప్రముఖ స్థానం ఉంద న్నారు. భక్తులకుఆలయకమిటీసభ్యులుమెరు గైన సౌకర్యాలుకల్పించారనికితాబునిచ్చారు. కోర్టు లోగంగమ్మతల్లిఆశీస్సులతోప్రజలంతా సు ఖసంతోషాలతోజీవించాలని ఆకాంక్షించారు

## మైసూరువారిపల్లె భూ సమస్యలపై ధ్వజమెత్తిన మాజీ శాప్ డైరెక్టర్ దుద్యాల జయచంద్ర

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు స్థానిక టోల్గేట్ వద్ద మాజీ శాప్ డైరెక్టర్ దుద్యాల జయచంద్ర మాట్లా డుతూ రైల్వేకోడూరు మండలం మైసూరు వారిపల్లె పంచాయతీలో గత 15 రోజులుగా భూ వివాద సమస్య నడుస్తున్నది దీని వెను కున్న నాయకులు ఎవరున్నారో తెలియదు కానీ కూడా చైర్మన్ నియోజకవర్గ ఇన్చార్జి ముక్క రూపానంద రెడ్డి మీద బురదజల్లే రాజకీయం మానుకోవాలని ఈ భూ వివా దంలో ముక్కరూపానంద రెడ్డినీ అనవ సరంగా లాగి ఆయన యొక్క పేరు ప్రఖ్యా తలను భంగం కలిగించే విధంగా కావాలనే కొందరు ప్రయత్నిస్తున్నారు. ఈ భూవివాదం వెనుక ఎవరు ఉన్నా రాజకీయాలు మానుకోవాలని అందరివాడిగా ఉన్న ముక్క రూపానంద రెడ్డి నీ ఈ వివాదాల్లోనికి తీసుకురావద్దని తెలిపారు. అంతేకాకుండా సమస్య వెనుక ఉన్న అజ్ఞాత వ్యక్తులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మీడియా ముందు మాట్లాడటం జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టిడిపి యువ నాయకులు సంతోష్ ,చిగిరిపాటి శంకరయ్య మొదలవారు పాల్గొన్నారు.





## అర్హులైన పేదలకు నివాస స్థలాలు ఇవ్వాలి

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్ది గాళ్ళ శ్రీనివాసులు



**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్:** అర్హులైన పేదలకు నివాసాలు స్థలాలు మం జూరు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో బుధ వారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియో జకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు అర్హులైన పేదలకు నివాస స్థలాలు నివాసాలు మంజూరు చేయాలని అదేవిధంగా పట్టణ ప్రాంతంలో 2 సెంట్లు గ్రామీణ ప్రాం తంలో 3 సెంట్లు నివాస స్థలాలు కేటాయించి అందుకు అవసరమైన ప్రతి లబ్దిదారుడికి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మం జూరు చేయాల న్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగమైన సూపర్ సిక్స్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మణి సుమిత్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి సిపిఐ సీనియర్ నాయకుడు పలమనేరు వెంకటేష్ మహిళలు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రేపు ఉచిత వైద్య శిబిరం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఈనెల 6వ తేదీ అనగా రేపు (శుక్రవారం) వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో యంగ్ ఇండియా ఫౌండేషన్ సేవాసమితి ఆధ్వర్యంలో మదనపల్లి పట్టణం, మంజునాథ కాలనీ అంగన్వాడీ కేంద్రం నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు యంగ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సిడిపిఓ సుజాత,సూపర్వైజర్ శాంతమ్మ హాజరవుతా రన్నారు.ఇందులోభాగంగాగుండె సంబ ంది తవ్యాధులు,క్యాన్సర్,దీర్ఘకాలికకీళ్ల ఎముకల నొప్పితో బాధపడుతున్న వారికి వైదేహి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లోని ప్రముఖ వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వ హించబడు నున్నారు.డాక్టర్ఎన్టీఆర్వైద్యసేవ ఆయుష్మాన్ భారత్ పథకాల ద్వారా ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించబడునున్నారు. ముఖ్యంగా ఈసీజీ, ఎకో, ముం దస్తుగా క్యాన్సర్ వ్యాధిని గుర్తిం చేందుకు పాప్ సీమర్ టెస్ట్ తదితర పరీక్షలు ఉచితంగా చేయబ డునున్నారు.ఈ అవకా శాన్ని నియో జకవర్గం ప్రజలకు సద్వని యోగం చేసు కోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు లోకేష్ భరణి వైదహి హాస్పిటల్9535197749,యంగ్ఇం డియా సేవా ఫౌండేషన్ 9916073322 అనే మొబైల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఏడాది పాలన అద్భుతం

### - నియోజకవర్గం ప్రజల నుండి ప్రశంసల వెల్లువ - తెలుగుదేశం పార్టీ నాయకులు నాగూర్ వలి హర్షం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి ఎమ్మెల్యేగా షాజహాన్ బాషా ఏడాది పాలనపై సర్వత్ర ప్రశంసలు వెల్లువెత్తడంపై తెలుగుదేశం పార్టీ నాయ కులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాలన సాగుతోందన్నారు.ముఖ్యంగా మదనపల్లి పట్టణం, నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులం దరికీ అందేవిధంగా అధికారులను ఆదేశిస్తున్నారన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు సహాయ,సహకారాలతో నియోజ కవర్గంలో అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు తీసుకొస్తున్నారన్నారు. గతంలోఏఎమ్మెల్యేచేయనివిధంగాషాజహాన్‌బాషా పాలన సాగుతోం దని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్విరామంగా పనిచేస్తున్న జహా నేతృత్వంలో పనిచేయడం గర్వకారణమని,ఆయన సారధ్యంలోనియోజకవర్గంమరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా టిడిపి,జనసేన,బిజెపి నాయకులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.

## వెన్నుపోటు దినానికి రైల్వే కోడూరు ప్రజలు నీరాజనాలు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి నాయ కులు ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఎన్నికలలో హామీలు అమలు చేయని విధానాన్ని నిర్వహిస్తూ రైల్వే కోడూరు లో బుధవారం మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు యలగ చర్ల శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినాన్ని నిర్వహించారు. స్థానిక వైసీపీ కార్యాలయం నుండి టోల్గేట్ లోని వైఎస్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం వైయస్ ఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు చెప్పి సూపర్ ఫ్లాప్ అయ్యారని వారు అన్నారు. కేవలం పెన్షన్ విధానాన్ని మాత్రమే తెలియజేస్తూ మిగతా పథకాలకు గుండు సున్న నింపారని వారు తీవ్రంగా విమర్శిం చారు. ప్రతి హామీలు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నా ఎటువంటి హామీని అమలు చేయడం లేదని పూర్తిస్థాయిలో రాష్ట్రంలోని ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నందున వెన్నుపోటు దినానికి ప్రజల మద్దతు భారీగా ఉందని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, హామీలను పలు పథకాలను నట్టేట ముంచారని అన్నారు. ఈ హామీలకు వారధిగా ఉన్న జనసేన నేత పవన్ కళ్యాణ్ నోరు మెదపకపోవడం చాలా ఆశ్చర్యకరమైన విషయమని అన్నారు. ఇప్పటికైనా ఎన్నికలలో ఇచ్చిన హామీలను కొంతవరకు అయినా నెరవేర్చకపోతే తీవ్ర స్థాయిలో ఉద్యమాలను లేవనెత్తుతామని వారు



అన్నారు. సీఎం డౌన్ డౌన్, పవన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలను హోరెత్తించారు.అనంతరంస్థానికతాసిల్దార్ కార్యాలయంకు ర్యాలీగా వెళ్లి డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ తోట శివ సాయి, ప్రముఖ పారిశ్రామికవేత్త గుత్తి రెడ్డి హరినాథ్ రెడ్డి,వైసిపి రాష్ట్ర నాయకులు పర్వత విజయ కుమార్ రెడ్డి, పుల్లంపేట జడ్పిటిసి దార్ల రామనాథం, ముస్తాక్, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ చంద్ర, సర్పంచులు దార్ల చంద్రశేఖర్ దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, హరికృష్ణా రెడ్డి ఆనాల చంగల్ రెడ్డి ఆర్ వి రమణ మైనార్టీ నాయకుడు వైఎస్ కరిముల్లా, రవూఫ్ కోడూరు మస్తాన్ శెట్టిగుంట షఫీ, అనంతరాజుపేట షఫీ బందారు మల్లికార్జున, హేమంత్ రెడ్డి నూక జైపాల్ రెడ్డి, దొంతి రెడ్డి రాజారెడ్డి, కె రమణారెడ్డి వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం కార్యక్రమంలో వైసిపి ఉల్లంఘనలు...



**ములకలచెరువు, మేజర్ న్యూస్** : ములకలచెరువు మండల కేంద్రంలో బుధవారం జరిగిన వెన్నుపోటు దినం కార్యక్రమంలో వైసీపీ ఉల్లంఘనకు పాల్పడింది. పోలీసులు ఆదేశాలు లెక్కచేయకుండా వైసీపీ నాయకులు ఇష్టానుసారంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసులు అనుమతులు ఇచ్చిన ప్రకారం ఉదయం 10.30 నుండి 11.30 వరకు ర్యాలీ, రైల్వే స్టేషన్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు జరుపుకోవాలని,300 మందికి మించకూడదని తదితర అంశాలతో అనుమతులు ఇచ్చారు. అయితే దీనికి భిన్నంగా వైసీపీ నాయకులు ర్యాలీ చేపట్టారు. ఇచ్చిన సమయంలో కాకుండా 12 గంటలకు ర్యాలీ ప్రారంభించారు, ర్యాలీ రైల్వే స్టేషన్ నుండి కాకుండా స్థానిక టీటీడీ కల్యాణ మండపం నుండి చేపట్టారు. తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ర్యాలీకి హాజరు కాగానే ఈలలు,కేకులు వేశారు. సమయం ముగియడంతో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పోలీసులు ఆదేశించడంతో ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి కారులోనే తాసిల్దార్ కార్యాలయం వరకు వెళ్లారు. అయితే వైసీపీ నాయకులు కార్యకర్తలు కార్లు, ద్విచక్ర వాహనాలు, తో పాటు కాలినడకన భారీ సంఖ్యలో ర్యాలీగా తరలి వెళ్లారు దీనితో పిటీఎం రోడ్డుతో పాటు జాతీయ రహదారిలో ట్రాఫిక్ స్తంభించిపోయి వాహనాలు బారులు తీరాయి . ఒక నాయకులు వింత పదం ఇచ్చినారు తాసిల్దార్ ప్రదీప్ కు మెమోరండం అందజేశారు. వినతి పత్రం అందజేసి కార్యాలయం బయట రాగానే వైసీపీ కార్యకర్తలు నినాదాలు చేస్తూ రెచ్చగొట్టే ధోరణిలో కేకలు పెట్టారు.




## తహశీల్దార్ కార్యాలయంలో ప్రక్షాళన జరగాలి - ప్రతి అర్జీని రిజిస్ట్రేషన్...

సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్




**తంబళ్లపల్లె జూన్ 4 మేజర్ న్యూస్** : తంబళ్లపల్లె తాసిల్దార్ కార్యాల యంలో అవినీతికి కేంద్ర బిందువుగా మారి నట్లు ఫిర్యాదు రావడంపై మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్ తీవ్రంగా స్పందిం చారు. బుధవారం ఆయన తాసిల్దార్ కార్యాలయంలోఅధికారపార్టీ నాయకులు, ప్రజలతో ముఖాముఖి చర్చించారు. సందర్భంగా నాయకులు తాసిల్దార్ కార్యాలయం లో ఏ చిన్న పనికి లంచం లేనిదే తను జరగడం లేదని, ప్రజలు అర్జీలపై స్పందన లేదని సబ్ కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఆయన స్పందించి తంబళ్లపల్లె తాసిల్దార్ కార్యాలయంలో ప్రక్షాళన జరగాలని, అధికారులు రైతులు, ప్రజలు , విద్యార్థులకు అందుబాటులో ఉండి ప్రతి అర్జీ రిజిస్టర్ చేయాలని సకాలంలో పనులు చేయకపోతే కఠినంగా వ్యవహరిస్తామని ఇకపై ప్రతి సోమవారం గ్రీవెన్స్ డేకి నేనే హాజరు అవుతానని హెచ్చరించారు. ముఖ్యంగా రైతులు పాస్బుక్కులు, విద్యార్థుల సర్టిఫికెట్లు పాఠశాల రికార్డు ప్రకారం పంపిణీ చేయాలన్నారు. భవిష్యత్తులో ఎవరికీ ఇబ్బందులు లేకుండా చూస్తారని లేదంటే నా దృష్టికి తేవాలని హామీ ఇచ్చారు. ఈ సమీక్షలో ఆర్ ఐ ముద్దుకృష్ణ, టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ బేరి శ్రీనివాసులు, పురుషోత్తం, లక్ష్మీనారాయణ నాయుడు, రామచంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, చంద్ర,సురేంద్ర, జగదీష్, బాలకృష్ణ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు రాజకీయాలకు మాజీ సీఎం జగన్ ప్రసిద్ధి

– ఆస్తి కోసం తల్లికి,చెల్లికి వెన్నుపోటు చరిత్ర ఆయన సొంతం – రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్ విమర్శలు



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్** : వెన్నుపోటుకు కేరాఫ్ అడ్రస్, పేటెంట్ రైట్ ఉన్న ఒకే ఒక వ్యక్తి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అని పఠాన్ ఖాదర్ ఖాన్ ధ్వజమెత్తారు.బుధవారం జగన్మోహన్ రెడ్డి వైసీపీ శ్రేణులకు వెన్నుపోటు దినోత్సవానికి పిలుపునివ్వడంపై ఆయన స్పందిస్తూ వెన్నుపోటు అంటే జగన్ రెడ్డికి అన్నిహక్కులు ఉన్నాయని, ఎందుకంటే ఆస్తి కోసం తల్లి,చెల్లిని కోర్టుకు ఈడ్చి వెన్నుపోటు పొడవడం,సొంత బిడ్డల చూసుకున్న బాబాయికి గొడ్డలి పోటుతో వెన్నుపోటు పొడవడం,తన స్వార్థం కోసం తనను నమ్ముకున్న వాళ్ళని ,అధికారులను జైలుకు పంపేలా అవినీతితో వెన్నుపోటు పొడవడం, అధికారం కోసం మెగా డీఎస్సీ అంటూ నిరుద్యోగులకు వెన్నుపోటు పొడవడం,మద్య నిషేధం అంటూ మహిళలకు వెన్నుపోటు పొడిచి మద్యం ద్వారా వేల కోట్లు అవినీతికి పాల్పడడం,నమ్మి ఓట్లు వేసిన రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచి గత 5 ఏళ్లు ప్రజలను పీడించడం,ఇలా నమ్ముకున్న నాయ కులను,కుటుంబ సభ్యులను, అధికారులను అందరిని వెన్నుపోటు పొడిచిన జగన్ రెడ్డి నిజస్వరూపాన్ని గ్రహించిన ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసి చిత్తుగా ఓడిస్తే,తన ఘోర ఓటమిని జీర్ణించుకోలేక ఏడాదిలోనే ఎన్నో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభు త్వాన్ని ఎదుర్కోలేక వెన్నుపోటు అంటూ వెన్నుపోటు బ్రాండ్ అంబాసిడర్ డ్రామా చేస్తున్న జగన్ రెడ్డిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. గత 5 ఏళ్లు అరాచక,విధ్వంసకర పాలనతో ప్రజలను పట్టిపీడించినవైకాపానాయకులకుఏపీప్రజలుబుద్ధిచెప్పి ఏడాదయినా, ఇంకా జగన్ రెడ్డిలో మార్పు రాకపోవడం శోచనీయమని రాష్ట్ర కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్ అన్నారు.మదనపల్లె నియోజకవర్గ నాయ కులు,నిమ్మనపల్లి సాజిద్ ఇంతి యాజ్,కొత్తిండ్ల భావజాన్, దాదుఖాన్ మహమ్మదీ,కార్యకర్తలు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 7వ తేదీన శ్రీ అభయాంజనేయ స్వామి తృతీయ వార్షికోత్సవం



**నందలూరు మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట మండలం కోనరాచపల్లి అరుంధతి వాడ నందు వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి వారి తృతీయ వార్షికోత్సవ సందర్భంగా ఈ నెల 7వ తేదీ శనివారం శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త మరియు కోనరాచపల్లి మాజీ సర్పంచ్ బాలిపోగు సుబ్బయ్య కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమం నకు సహకరించిన దాతలు దేవగిరి సుబ్బ నరసయ్య వారి కుటుంబ సభ్యులు మరియు పుత్తా నాగేశ్వరరావు వారి కుటుంబ సభ్యులు మరియు కోటపాటి సురేంద్ర బాబు వారి కుటుంబ సభ్యులు మరియు కొండిశెట్టి పెంచలయ్య వారి కుటుంబ సభ్యులు మరియు రేనంగి వెంకట నరసయ్య వారి కుటుంబ సభ్యులు కలిసి భారీ స్థాయిలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. మధ్యాహ్నం నుండి వృషభరాసు చే బండ లాగుడు పోటీలు అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ బండ లాగుడు పోటీలకు మొదటి బహుమతి రూపాయలు 50,000/- తెలుగు దేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు చామర్తి జగన్ మోహన్ రాజు , రెండవ బహుమతి రూపాయలు 40, 000/- గీతాంజలి విద్యా సంస్థల అధినేత సంభావు వెంకట రమణ, మూడవ బహుమతి రూపాయలు 30,000/- ఎస్. వి. రమణ కాంట్రాక్టర్ మరియు ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డిలు , నాల్గవ బహుమతి రూపాయలు 20,000/- తుర్రా సుబ్బనాయుడు మరియు వారి కుమారుడు మహేష్ నాయుడు లు, ఐదవ బహుమతి రూపాయలు 10,000/- మెర్రం రెడ్డి నితీష్ రెడ్డి మరియు పాలగిరి వెంకట సుబ్బయ్య యాదవ్ లు, ఆరవ బహుమతి రూపాయలు 5000/- దాసరి యర్రయ్య లు విజేతలకు అందివ్వడం జరుగుతుందని కమిటీ వారి తెలిపారు. కనుక ఈ కార్యక్రమంలో పోటీదారులు పాల్గొన్నాలని విజయవంతం చేయాలి కోరారు.

## కూటమి ప్రభుత్వ పాలనతో ప్రజల జీవితాల్లో వెలుగులు

– జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ప్రశంసలు

**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** ఏపీ ప్రజల జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపుతోందని జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు పేర్కొన్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మదనపల్లె పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో శ్రీరామ రామాం జనేయులు ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతిని అంతమొందించి,ప్రజా ప్రభుత్వం ఏర్పడి రాష్ట్ర ప్రజలకే సుపరిపాలన అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించే ప్రజా ప్రభుత్వం ఏర్పడి నేటికీ ఏడాది పూర్తి చేసుకోవడం శుభ పరిణామమన్నారు.ఈ ఏడాదిలో కూటమి ప్రభుత్వం అనేక విజయాలను సాధించడంతోపాటు ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం,ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్ట్,వైజాగ్ స్టీల్ ప్లాంట్ తోపాటు అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను సంవత్సర కాలంలోనే ప్రజలకి అందడం జరిగిందన్నారు.ఇది మంచి ప్రభుత్వమని ప్రజలలో ఒక ఆదరణతోపాటు దేశంలోనే ఆంధ్రరాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెట్టించే విధంగా కూటమి పరిపాలన కొనసాగుతుందనే విధంగా పరిపాలన ఈ సంవత్సర కాలంలో జరిగిందన్నారు.రైతులకి గిట్టుబాటు ధరలు లేక రాజధాని లేని రాష్ట్రంగా పోలవరం ప్రాజెక్టు కనీసం పని మొదలుపెట్టినటువంటి పరిస్థితి కూడా లేదన్నారు.రాష్ట్రానికి కంపెనీలు వచ్చినటువంటి పరిస్థితి కూడా లేనివిధంగా పరదాల కట్టుకొని ప్రజలలో తిరిగినటువంటి వ్యక్తిగా జగన్మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిందని విమర్శిం చారు.అవినీతి,అక్రమాలు, బూ




తుల పరిపాలనకు స్వస్తి పలికి నేటికి ఏడాది అయిందన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజల కోసం అప్పుల్లో ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించే విధంగా గాడిన పెట్టే విధంగా కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగుతుంది.ఇదేస్ఫూర్తితో భావితరాలకు స్వర్ణాంధ్ర రాష్ట్రంగా కనీవినీ,ఎరుగని రీతిలో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడుజగదీష్ బాబు నాయని,వీర మహిళలు రెడ్డి ప్రియ,స్నేహ, స్వప్న, వాణి,సుజాత ,జనసేన కార్యకర్తలు లీలాకర్,బాలాజీ,నవాజ్, సాయి, రాజేష్,సత్యా,ఉమా,పునీత్,హర్ష,సోను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా రంజక పాలనకు ఏడాది పూర్తి: ఎమ్మెల్యే విప్ అరవ శ్రీధర్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** ప్రజా రంజక పాలనకు ఏడాది విజయవంతంగా పూర్తి అయిందని రైల్వేకోడూరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ అన్నారు. బుధవారం రైల్వేకోడూరు మండలంలోని రాజా నగర్‌లో ఉన్న జనసేన కార్యాలయం నందు నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో కళాశాంస్కృతిక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా తెలుగింటి ఆడపడుచులకు ప్రత్యేకంగా రంగోలి పోటీల నిర్వహించి మహిళలను ఉత్సాహంగా పాల్గొని వారి ప్రతిభను కళల రూపంలో తెలియజేశారని అన్నారు. సంప్రదాయాన్ని గుర్తు చేసే విధంగా ఈ పోటీలలో మహిళలు సృజనాత్మకతకు వేదిక కల్పించడమే కాక వారి ప్రతిభను ప్రోత్సహించడం ఈ కార్యక్రమంలో ద్వారా వెలుగులోకి వచ్చా యని అరవ శ్రీధర్ అన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలలో ప్రజలు ఇచ్చిన తీర్పు ద్వారా ప్రతి మండలంలోని అభివృద్ధిని ద్యే యంగా పెట్టుకుని విజయ వంతంగా ఏడాది పూర్తి చేశామని ఆయన అన్నారు. అదేవిధంగా రాష్ట్ర నాయకత్వం అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియో జకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలకు అంకితభావంతో జవాబుదారీతనంగా పనిచేస్తానని తనకు సహకరించిన కూటమి నాయకులు నేతలకు ప్రత్యేక కృతజ్ఞతలను అరవ శ్రీధర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పగడాల వరలక్ష్మి రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మైసూరు వారి పల్లి సర్పంచ్ సంయుక్త, పి సి ఎన్ బ్రదర్స్, గిద్దలూరు భాను , కొండేటి వెంకటరమణ అమర్ ముత్యాల కిషోర్ దాసరధి వెంకటసుబ్బయ్య తోపాటు జనసేన పార్టీకి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ ను యువరాజు డ్రెస్ తో ఆయనను ఘనంగా సన్మానించి ఊరేగింపు ను నిర్వహించారు

## వెన్నుపోటు రాజకీయం వైసిపిదే

– తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు శనివారపు మోహన్ రెడ్డి



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** వైసీపీ నేతలు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో వెన్నుపోటుదినోత్సవం అని ఒక సభ ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వంపై ఓర్వలేని రాజకీయాలు చేయడం నీచమైన రాజకీయాలని వైసిపి ప్రభుత్వం ఐదు ఏండ్ల పాలలో రాష్ట్ర అభివృద్ధి కోసం పిరికిడుమట్టి కూడా వేయ లేదని వెన్నుపోటు రాజకీయంజగన్మోహన్ రెడ్డి పాలనలో సొంత చెల్లికి, అమ్మకు వెన్ను పోటు పొడిచింది ఎవరో వైసీపీ నేతలు చెప్పా లని టిడిపి మండల అధ్యక్షుడు శనివారపు మోహన్ రెడ్డి అన్నారు మండల కేంద్రమైన సిద్ధవటం ఎంపీడీవోకార్యాలయంప్రాంగణంలో ఏర్పా టు చేసిన పత్రికా విలేకరులు సమా వేశంలో బుధవారంఆయనవైసీపీనేతలు మాట్లాడుతూ ఉంటే వేదాలు దయ్యాలు వల్లించినట్లు ఉందని వెన్నుపోటు పొడిచే గుణం వైసీపీ నేతలకి ఉందని ఎవరు ఎన్ని పొడిచేది రాష్ట్ర ప్రజలకు తెలుసు అని గడిచిన ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు వైసీపీకి ప్రతిపక్షహోదా లేకుండా చేశారని వార న్నారు మా కూటమి ప్రభుత్వంపై బురద చల్లడంనీతిమాలిన రాజకీయమని వారన్నారు మహానాడుకు వచ్చిన జనం చూసి ఓర్వలేక వెన్నుపోటు రాజకీయాలు చేస్తున్నారని మీ ప్రభుత్వంలో ఏదైనా రాష్ట్రానికి అభివృద్ధి చేసి ఉంటే చూపించాలని మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్లు, డ్రైనేజీ, సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఒకటి అమలు చేస్తున్నామని వెన్నుపోటు మీ హయాంలో జరిగాయి అని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని వెన్నుపోటు రాజకీయాలు ఎవరు చేశారో రాష్ట్ర ప్రజలు అందరికీ తెలుసని మీ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిలో ఉన్నత అధికారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ,రాష్ట్ర,బీసీ,సెల్‌ప్రధానకార్యదర్శి, శ్రీనివాసులు నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు రాజంపేట నియోజకవర్గ ముస్లిం మైనారిటీఅధ్యక్షులుడాక్టర్ వీరభద్రుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష, మాజీ మండల టిడిపి కన్వీనర్ సుబ్బారెడ్డి, సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

## వెన్నుపోటు రాజకీయాల్లో సీఎం చంద్రబాబుకు మించిన వారు లేరు

– వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల విమర్శలు – ఇంఛార్జ్ నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో మదనపల్లెలో వైసిపీ శ్రేణుల భారీ ర్యాలీ



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వెన్నుపోటు రాజకీయా లలో ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మించిన వారు లేరని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల ఆరోపించారు. ఇప్పటికే నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు వెన్నుపోటుతోనే పాలన సాగిస్తున్నారని నిప్పులు చెరిగారు. బుధవారం మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మదనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో స్థానిక వాల్మీకి సర్కిల్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు బ్యానర్లు,ప్ల కార్డులతో ప్రదర్శన నిర్వహించి అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల మాట్లాడుతూ రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సూచనలతో నియోజకవర్గ ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ ఆహ్వానం మేరకు మదనపల్లికి రావడం జరిగిందన్నారు. అబద్దపు హామీలతో కూటమి ప్రభుత్వం గద్దె నెక్కిందని, ఆడబిడ్డలకు వెన్నుపోటు పొడి చారని,రైతులు కన్నీళ్ల నుండి విద్యార్థుల ఆవేదన, ఏండియు వాహనాలు, వాలంటీర్లు వ్యవస్థను రద్దు చేసి లక్షలాది మందిని రోడ్డున పడేసి వెన్నుపోటు పొడిచారన్నారు. డియస్సీ అభ్యర్థులను దారుణంగా వెన్నుపోటు పొడిచారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయిందని, కూటమి హామీలకు తాను బాధ్యత తీసుకుంటానని ప్రకటించిన పిఠాపురం పీఠాధిపతి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడ నేడు స్పందించని పరిస్థితి నెలకొందన్నారు. నోటికి వచ్చిన అమలు కానీ హామీలు ఇచ్చి గద్దె నెక్కిన కూటమి ప్రభుత్వం వైఫల్యాలు ఎండ గడుతూ ప్రజల పక్షాన నిలిచి ప్రశ్నించే పార్టీ వైఎస్ఆర్సిపి అని ప్రకటించారు. వైసీపీ కార్యకర్తల ప్రశ్నలకు సమాధానం చెప్పుకోలేని పరిస్థితి కూటమి ప్రభుత్వం ఎదుర్కొంటుందని పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకనంలోనూ ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. రేషన్ బియ్యం తరలింపులో ఉప ముఖ్యమంత్రి హడావుడి వాస్తవ దూరమని తేలిందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు వెన్నుపోటు పొడుస్తూ,బినామీలకు అందలం ఎక్కించిందని దుయ్య బట్టారు. వైయస్సార్సీపి ప్రభుత్వం చేసిన మొత్తం అప్పులో కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదే 40 శాతం అప్పులు చేయడమే నిదర్శనమన్నారు. మదనపల్లి నియో జకవర్గ ఇన్చార్జ్‌నిస్సార్‌అహమ్మద్‌మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయిన రోజు రాష్ట్రానికి చీకటి రోజని పేర్కొన్నారు. ఏడాది కాలంగా సూపర్ సిక్స్ హామీలతోపాటు అన్నింటిని విస్మ రించారని ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీని విమర్శించడమే పనిగా రెడ్ బుక్‌రాజ్యాంగాన్నిరాష్ట్రంలోనడిపిస్తున్నార న్నారు. కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేయకపోగా గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను రద్దు చేశారని విమర్శించారు. ఏడాది కాలంలో రాష్ట్రానికి కూటమి ప్రభు త్వం వల్ల జరిగిన ప్రయోజనం ఏమీ లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వైఫల్యాలనుప్రజలకు జరిగిన అన్యాయాన్ని ఎండ గట్టడం కోసమేవెన్నుపోటుదినం నిర్వహించా మన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి మాట్లాడుతూ అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం,ఏడాది కాలంగా హామీలను అటకెక్కించింద న్నారు. ప్రజల పక్షాన,పేదల గొంతుకై వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుందన్నారు. నియోజకవర్గంలోనిమదనపల్లి,నిమ్మనపల్లి రామసముద్రం మండలాలప్రజాప్రతినిధులు,పార్టీనాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్సిపి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## కోనేరు రూపు రేఖలు మారుస్తాం

ఏపిడి నందకుమార్ రెడ్డి



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నడిబొడ్డున గల కోనేరు ను ఉపాధి హామీ కరువు పనుల ద్వారా కోనేరు రూపు రేఖలు మార్చి పూర్వ వైభవం తీసుకువస్తామని ఏపీడి నందకుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం కోనేరు మరమ్మతులు పనుల అంచనాలకు అమరావతి నుండి వచ్చిన టెక్నికల్ అధికారికి కోనేరు ప్రాధాన్యతను వివరించారు. ఇప్పటికే కోనేరులో చెత్తాచెదారం తొలగించామని పూడికతీత పనులు తో పాటు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు చెప్పారు. కోనేరుపనులనిర్వహణపైస్థానికతంబళ్లపల్లె ప్రజలు స్వాగతిస్తూ కూటమి ప్రభుత్వానికి ఉపాధి హామీ అధికారుల కు కృతజ్ఞతలు తెలిపారు. ఏపీడి వెంట ఏపీవో అంజనప్ప, ఈసీమహేష్,టెక్నికల్‌అసిస్టెంట్ పుష్పకుమారి, నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు రమేష్, లోకేష్ లు పాల్గొన్నారు.


## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

**8897594213, 9515583664**